- వధువు కోసం బ్రహ్మచారుల పాదయాత్ర
- 17న తెరుచుకోనున్న శబరిమల ఆలయం
- ఈ ఏడాది 2.5 లక్షల టెకీలకు ఉద్వాసన
- ఎస్సైని ట్రాక్టర్‌తో తొక్కిచంపిన శాండ్ మాఫియా
- కుక్క పంటిగాటుకు రూ.10 వేల పరిహారం

-లోపలి పేజీల్లో..



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA






బుధవారం WEDNESDAY 15.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+4+16/12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 +4+16/12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 160 ‖ వెల (Price) రూ.6.50 | విదియ

బుధవారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: విదియ పగలు 1-47 వరకు. నక్షత్రం: జ్యేష్ఠ రాత్రి 3-00. వర్జ్యం: ఉదయం 9-55 నుంచి ఉదయం 10-30 వరకు. రాహుకాలం: పగలు 12-00 నుంచి పగలు 1-25 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 11-37 నుంచి పగలు 12-23 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-21 నుంచి రాత్రి 7-55 వరకు. యమ ద్వితీయ, భగినీ హస్త భోజనం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline





## ఆత్మగౌరవం నిలవాలి..

# తెలంగాణ గెలవాలి

మహబూబాబాద్ జిల్లా తొర్రూరులో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలకు అభివాదం చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, పాలకుర్తి అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి

- కాంగ్రెస్ ప్రమాదకర పార్టీ..మాయలో పడొద్దు
- 3 గంటలే కరెంట్.. ఉన్న రైతుబంధు అవుట్
- ధరణిని తీసేస్తే రైతు పథకాలు ఆగమాగం
- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మితే ఖతమే
- భూమి హక్కులు ఉండాల్నా? పోవాల్నా?
- 'పాలమూరు-రంగారెడ్డి'పై కాంగ్రెస్ పగ
- ప్రాజెక్టును అడ్డుకొనేందుకు 196 కేసులు
- వారి కుట్రలను ఛేదించి ప్రాజెక్టులు కడుతున్నం
- దళితబంధు తరహాలో గిరిజనబంధు అమలు
- ఇబ్రహీంపట్నంలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్
- నాగార్జునసాగర్, ఇబ్రహీంపట్నం, పాలకుర్తి ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్

› 2

> "ఎన్నికలప్పుడు ఆరు చందమామలు తెస్తం.. ఏడు సూర్యుళ్లను తెస్తమని తియ్యటి మాటలు చెప్పేటోళ్లను నమ్మి ఓట్లేయొద్దు. పొరపాటున కాంగ్రెస్ వస్తే కరెంటు పోవుడు ఖాయం.. వైకుంఠపాళిలో పెద్ద పాము మింగినట్టు మన బతుకులు ఆగమైతయ్. కాంగ్రెస్‌తో ప్రమాదం పొంచి ఉన్నది. ధరణి, రైతు బంధు తీసేస్తమనేవారు, 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమనే వాళ్లతో చాలా ప్రమాదం. రైతుల గతి ఏమైతదో ..!
>
> -సీఎం కేసీఆర్



## దళితులు బీజేపీలో ఎదగలేరు

- పార్టీలో ధనవంతులదే రాజ్యం
- కర్ణాటక బీజేపీ ఎంపీ రమేశ్
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా యెడియూరప్ప కుమారుడిని నియమించడంపై ఆగ్రహం

› 10

## గిరిజనుల్ని ఓడించాలి

- సనాతన ధర్మానికి వాళ్లు వ్యతిరేకం
- రాజస్థాన్ బీజేపీ అభ్యర్థి బాలక్‌నాథ్ వ్యాఖ్యలు

› 10

## 606 నామినేషన్ల తిరస్కరణ

- పరిశీలన అనంతరం 2,898 ఆమోదం
- గజ్వేల్‌లో అధికంగా 114
- విత్‌డ్రాకు నేడు తుది గడువు

› 5






## 10 హెచ్‌పీ అంటే..

పెద్ద మోటరుతో రైతుపై మోయలేని భారం

# బోరుమనుడే!



- ఒక్కో పంపుసెట్‌తో రూ.లక్షకు పైగా ఖర్చు
- రాష్ట్రంలో 27.93 లక్షల వ్యవసాయ పంపుసెట్లు
- 10హెచ్‌పీకి మారాలంటే 28వేల కోట్లు అవసరం
- పారిశ్రామిక, నిర్మాణ రంగాల్లోనే దాని ఉపయోగం
- సాగుకు వాడినా తోడే స్థాయిలో నీటి ఊట ఉండాలె
- రైతుకు కావాల్సింది 5 హెచ్‌పీ, 3 హెచ్‌పీ మోటర్లే
- వ్యవసాయంపై అవగాహన లేని కాంగ్రెస్ నేతలు
- చెప్పే 3గంటల కరెంటుకు 10హెచ్‌పీ మోటర్లా?

*ఎద్దు తెల్వదు.. ఎవుసం తెల్వదు మోట తెల్వదు.. మోటర్ తెల్వదు*

తెలంగాణలో సాధారణంగా రైతులు వాడేది 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లే. కానీ మ్యాటర్, మీటరు తెల్వని కాంగ్రెస్ మేధావులు మాత్రం మన రైతులు 10హెచ్‌పీ పంప్‌సెట్లు వాడుతారని అజ్ఞాన ప్రదర్శనకు దిగుతున్నారు. ఒకవైపు 3గంటల కరెంట్ చాలు అంటూనే, మరోవైపు 10హెచ్‌పీ మోటర్లు వాడాలంటున్నరు.

> తెలంగాణలో సుమారు 28లక్షల వ్యవసాయ పంపుసెట్లు ఉంటే, అన్నీ 3హెచ్‌పీ, 5 హెచ్‌పీ మాత్రమే. ఒకవేళ సాగుకు 10హెచ్‌పీ మోటర్ పెట్టుకోవాలంటే 29వేల కోట్లు అవసరం. సామాన్య రైతులు పెట్టలేనంత ఖర్చు అది. అంత డబ్బు ఎవరిస్తారు?

ఒకవేళ 10హెచ్‌పీ మోటర్ పెట్టినా.. తోడేందుకు సరిపడా భూమిలో నీళ్లుండాలి. మోటర్ మార్చినా వాటర్ పెరుగకపోతే ఏం ఫాయిదా? సాగుకు 3గంటల కరెంటు చాలంటున్న కాంగ్రెస్.. మరి 10హెచ్‌పీ మోటరుకు ఏ మూడు గంటలపాటు ఇస్తారు? పగలా, రాత్రా? పట్టపగలు కరెంటుకు పీక్‌డిమాండ్.. రాత్రివేళ నీళ్లుపారిచ్చుడు ప్రాణాపాయమే. ఇట్లుంటది కాంగ్రెస్‌తోటి! › 7



## కర్ణాటకలో కరెంటు బిల్లుల మోత

### గృహవిద్యుత్తు చార్జీల పెంపు, కంపెనీలకు టారిఫ్‌ల వాత

- డొమెస్టిక్‌లో యూనిట్‌కు 85 పైసల బాదుడు
- కొర్రీలతో పేదలకు అందని ద్రాక్షగా 'గృహజ్యోతి'
- కొత్తగా పరిశ్రమలకు మూడేండ్ల పవర్-టారిఫ్
- కంపెనీలను ఎలా నడిపేదంటున్న ఎఫ్‌కేసీసీఐ
- 6 నెలల కాంగ్రెస్ పాలనలో కర్ణాటక ఆగమాగం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, నవంబర్ 14 (నమస్తే తెలంగాణ): అధికారంలోకి వచ్చి ఆరునెలలైనా కాలేదు. కర్ణాటక ప్రజలకు, రైతులకు, పారిశ్రామికవేత్తలకు అధికార కాంగ్రెస్ రోజుకో షాక్ ఇస్తున్నది. గృహ, వ్యవసాయ, పరిశ్రమలకు తగినంత విద్యుత్తు సరఫరా చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటు కోతలకు తెగబడుతున్నది. సరఫరా చేసే ఆ కొంత కరెంటుపై కూడా › 10వ పేజీలో

## కొడంగల్‌లో కాంగ్రెస్ గూండాగిరీ

- బీఆర్ఎస్ శ్రేణులపై రాళ్లదాడి.. పలువురికి గాయాలు
- సర్జఖాన్‌పేటలో చెలరేగిన రేవంత్ అనుచరులు
- ప్రచారానికి వచ్చిన సోమశేఖర్ రెడ్డి వర్గంపై దౌర్జన్యం
- కోస్గి చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకుల ఆందోళన
- రేవంత్‌రెడ్డీ.. ఖబడ్దార్: ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి



కొడంగల్ నియోజకవర్గంలోని సర్జఖాన్‌పేట్‌లో బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులకు దిగుతున్న కాంగ్రెస్ మూకలు

కోస్గి, నవంబర్ 14: కొడంగల్ నియోజకర్గంలో కాంగ్రెస్ నాయకులు గూండాయిజానికి దిగారు. నారాయణపేట జిల్లా కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట్ గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ మూకలు రాళ్లదాడికి దిగాయి. బీఆర్ఎస్ నేతల వాహనాలను వారు ధ్వంసం చేశారు. ఈ గూండాయిజంపై పోలీసులకు ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ శ్రేణులు ఆ తరువాత శివాజీ చౌరస్తా వద్ద ధర్నా చేస్తుండగా.. ఆ అల్లరి మూకలు రెచ్చిపోయి మరోసారి రాళ్లదాడికి దిగారు. రెండు సార్లు జరిగిన ఈ రాళ్ల దాడిలో మహిళలతోపాటు కొందరు బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాంగ్రెస్‌కు చెందిన సర్పంచ్, ఉపసర్పంచ్ నేతృత్వంలోనే ఈ దాడులు జరిగినట్టు బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. బరితెగించిన కాంగ్రెస్ నేతలు ఓటమి భయంతోనే తమపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన సోమశేఖర్‌రెడ్డి అనుచరులు 30 మంది మంగళవారం కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట్ గ్రామంలో బీఆర్ఎస్ తరఫున ప్రచారం చేస్తున్నారు. ఇంతలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అనుచరులైన కాంగ్రెస్ › 7వ పేజీలో

## సీల్డ్‌కవర్ సీఎం కావాల్నా..

# సింహంలాంటి కేసీఆర్ కావాల్నా?

- కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆర్నెల్లకో సీఎం గ్యారెంటీ
- బక్కపల్చని కేసీఆర్‌పైకి ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక నుంచి దండయాత్రలా?
- నల్లగొండ ఫ్లోరోసిస్ దరిద్రం కాంగ్రెస్‌దే
- చిట్యాల రోడ్ షోలో మంత్రి కేటీఆర్

› 11



చిట్యాల రోడ్‌షోలో ఓ మహిళతో మాట్లాడుతున్న కేటీఆర్

## అదానీ చేత.. అదానీ కోసం..

- కేంద్ర పర్యావరణ శాఖలో అదానీ ఉద్యోగి
- ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీలోకి జనార్దన్‌చౌదరి
- అదానీ కంపెనీలకు అనుమతులిచ్చింది ఈ కమిటీయే
- అదానీ గ్రీన్ ఎనర్జీకి జనార్దన్ ముఖ్య సలహాదారు
- అదానీ గ్రీన్ ఎనర్జీ ఆరు యూనిట్లకు కమిటీ అనుమతి
- జనార్దన్‌ను ఎవరి కోసం ఎవరు నియమించారు?
- ఇది పక్కా పరస్పర ప్రయోజక నియామకం:విపక్షాలు

› 10